www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to : **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar**

కరీంనగర్ | సంపుటి : 02 | సంచిక : 254 | మంగళవారం | 4 మార్చి, 2025

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

: 99484 33277 / 7288825681



## ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

03

పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం



### కృష్ణా జలాల్లో తెలంగాణకు

# తీరని అన్యాయం

## కేటాయింపులకు మించి ఏపీ వాడకం

- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ భేటీ
- పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ

“ కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ అధిక నీటిని తీసుకుంటోందని విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**న్యూఢిల్లీ:** కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి

మిగతా 2 లో




## ముఖ్యమంత్రి మార్పు తథ్యం

- కాంగ్రెస్ ఇన్‌చార్జి మార్పే దీనికి నిదర్శనం
- బీజేఎల్పీ నేత ఏలేటి సంచలన వ్యాఖ్యలు

02

# గిర్ అడవుల్లో మోదీ సఫారీ



- చేతిలో కెమెరా.. తలపై టోపీతో జంగిల్ సందర్శన
- ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా టూర్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ జాతీయ ఉద్యానవనంలో జంగిల్ సఫారీని ఆస్వాదించారు. ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్‌కు ప్రధాని మోదీ చేరుకున్నారు. రాత్రి విశ్రాంతి తర్వాత సోమవారం ఉదయం జంగిల్ సఫారీకి వెళ్ళారు. ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేశారు.

02



02

## అయోధ్యపై ఉగ్రకుట్ర

- భగ్నం చేసిన పోలీసులు

న్యూఢిల్లీ : అయోధ్యలోని రామాలయంతో పాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్ ఎస్‌టీఎఫ్‌తో కలిసి సంయుక్తంగా గుజరాత్ ఏటీఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది.

తెలంగాణ విద్యార్థులకే

## 100 శాతం సీట్లు

03

- తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం

# 8లోపు టైమ్ ఇస్తున్నాం..

- ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు
- ఎమ్మెల్సీ కవిత



03

2 లో

# ఆస్కార్ సంబరం

- అనోరా మూవీకి అవార్డుల పంట
- అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక




యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం లాస్ ఏంజెలెస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఒక వేశ్య జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన అనోరా అనే సినిమాకు,. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి సహా మొత్తం ఐదు విభాగాల్లో ఆస్కార్లు దక్కాయి. ది బ్రూటలిస్ట్‌లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ ఆస్కార్ ను సొంతం చేసుకున్నాడు. 97వ అకాడమీ అవార్డుల వేడుకలో హాలీవుడ్ తారాగణం.. ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిసింది.

వివరాలు 4వ పేజీలో



02

## 2వేల కోళ్లు మృత్యువాత

- భయభ్రాంతులకు గురవుతున్న యజమాని

మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని నాయినీజలాల్ పూర్ గ్రామంలో ఓ కోళ్ల ఫారంలో 2 వేల కోళ్లు మృతి చెందాయి. గంటల వ్యవధిలోని కోళ్లు మృతి చెందడంతో సుమారుగా రూ.2 లక్షల వరకు నష్టం జరిగిందని యజమాని తెలిపారు.



# గుజరాత్‌లో ప్రధాని పర్యటన

## గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ

**గాంధీనగర్:** ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం. ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

# 2 వేల కోళ్లు మృత్యువాత

## భయభ్రాంతులకు గురవుతున్న యజమాని



**ప్రజానావ, కొల్చారం:** మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని నాయినీజలాల్ పూర్ గ్రామంలో ఓ కోళ్ల ఫారంలో 2 వేల కోళ్లు మృతి చెందాయి కోళ్ల ఫారం యజమాని సతీష్ గౌడ్ ఆవేదన చెందుతున్నాడు. గంటల వ్యవధిలోని కోళ్లు మృతి చెందడంతో సుమారుగా రూ.2 లక్షల వరకు నష్టపోయామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందించి, తగిన చర్యలు చేపట్టాలని పౌల్ట్రీఫామ్ యజమాని సతీష్ గౌడ్ కోరారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, కోడి పిల్లలను పంపిణీ చేసిన సూపర్‌వైజర్లు ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బర్డ్ ఫ్లూ వచ్చిందేమో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. మృతి చెందిన కోళ్లను ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లి అడవిలో గొయ్యి తీసి, పాతి పెట్టడం జరిగిందని సతీష్ గౌడ్ తెలిపారు. ఈ విషయం కోసం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్యను వివరణ కోరగా, జిల్లాలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ సంబంధించినటువంటి ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## అయోధ్యపై ఉగ్రకుట్ర.. భగ్నం చేసిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి

టెర్రరిస్టుల టార్గెట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్‌లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహ్మాన్‌కు టెర్రరిస్టు సంస్థలతో ఉన్న సంబంధం, అతని టార్గెట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతడిని గుజరాత్‌కు తరలిస్తున్నారు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్టు పోలీసులు చెబుతున్నారు. కాగా ఉగ్రవాదుల జాడ కోసం గుజరాత్ ఏటీఎస్ చేపట్టిన సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. అబ్దుల్ రెహ్మాన్ అరెస్ట్ ద్వారా అయోధ్య రామాలయంపై దాడికి కుట్ర పన్నినట్లు బయటపడటంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రామాలయం దగ్గర భద్రతను పటిష్టం చేశారు.

# తీరని అన్యాయం

మొదటి పేజీ తరువాయి



ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలిమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామ న్నారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

# సీఎం మార్పు తథ్యం

## కాంగ్రెస్ ఇన్‌చార్జి మార్పే దీనికి నిదర్శనం.. ఏలేటి సంచలన వ్యాఖ్యలు



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి మారారంటే.. ఇక మారేది ముఖ్యమంత్రేనని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ టీమ్ నుంచి కొత్త ఇంఛార్జిని పెట్టారన్నారు. సోమవారం ఆయన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'సీఎం ఛేంజ్ అనే మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారు. సీఎంను మార్చేందుకు ఆమె గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయం. వనపర్తి సభలో ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే.. దిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం ఆయనకు ముఖ్యం. కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పింది. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది. ఒక్క మంత్రి కూడా సీఎంని ఖాతరు చేయడంలేదు' అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇన్‌చార్జీ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'మిషన్ సీఎం చేంజ్' టాస్క్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారని తెలిపారు. అయితే గతంలో తాను ఇదే విషయాన్ని స్పష్టం చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుంభకోణాలతోపాటు ఇతర ట్యాక్స్‌లపై కాంగ్రెస్ పార్టీలో కథలు, కథలుగా చెప్పుకొంటున్నారన్నారు. అయితే కేబినెట్‌లో కలహాలు నడుస్తున్నాయని తెలిపారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అంటే తెలంగాణ ఆడబిడ్డలు కాదని.. ఢిల్లీ ఆడబిడ్డ మీనాక్షి నటరాజన్ చేతిలో తన భవిష్యత్తు ఉందని రేవంత్ రెడ్డి చెప్పకనే చెప్పారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. సీఎం మార్పుపై గ్రౌండ్ ప్రిపేర్ చేయడానికి మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చి కేబినెట్‌లోని ఓ నేతలకు ఆ బాధ్యతను అప్పగిస్తారని వివరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి నరం లేని నాలుక … ఎప్పుడు ఏమైనా మాట్లాడుతాడంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారుతో పాటు కేబినెట్‌సైతం గాడి తప్పిందని విమర్శించారు. మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారన్నారు. రాజు.. సామంత రాజు తరహాలో వ్యవహరిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఒక్క మంత్రి సైతం తనను లెక్క చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పుకున్నారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 17వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాడని… దాదాపు ఆరేడు నెలల తర్వాత పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని వివరించారు. ఆ తర్వాత బయటకు వచ్చి ఎవరో తన కుర్చీపై కన్నేశారని చెప్పడమంటే.. రాహుల్ గాంధీ ఎలాంటి ఇండికేషన్ ఇచ్చారో అర్థమవుతుందన్నారు. కొందరు మంత్రులు తన సీఎం కుర్చీపై కన్నేశారని.. కేబినెట్ మంత్రులు తన మాట వినడం లేదన్నారు. సీఎంను పని చేయనీయకుండా, ఆయన కుర్చీపై కన్నేసిందెవరని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు.. ఈ కుర్చీపై కన్నేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డికి వారు సహకరించడం లేదా? అని సందేహం వ్యక్తం చేశారు. వీరి మధ్య మూటల పంచాయితితోనేనా లేక మరేదైనా కారణముందా? అని ప్రశ్నించారు. ఆ క్రమంలోనే సీఎంను ఎస్ఎల్బీసీ వద్దకు రానీయ లేదన్నారు. తాము వెళ్లి స్టేట్‌మెంట్ ఇస్తే.. ఆ తర్వాత 8 రోజులకు దుర్ఘటన చోటు చేసుకున్న ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారన్నారు. సీఎంకు ఎక్కడికక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెక్ పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎప్పటి సమాచారాన్ని అప్పుడు ఢిల్లీకి చేరవేస్తున్నది ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారన్నారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీలో అపాయింట్‌మెంట్ దొరకకుండా చేస్తున్నది సైతం ఉత్తమ్ కుమార్ రెడ్డేనని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని గుర్తు చేశారు.తెలంగాణలో పార్టీ ఇన్‌ఛార్జీని మార్చడంలో ప్రధాన భూమిక, మాస్టర్ ప్లాన్ అంతా ఉత్తమ్ కుమార్ రెడ్డిదేనని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డితో గిఫ్ట్‌లు తీసుకొని సపోర్ట్ చేస్తుందని ఓ చర్చ సైతం పార్టీలో సాగుతోందన్నారు.

# ప్రమాదవశాత్తు కారులో మంటలు

**ప్రజానావ, యాదగిరిగుట్ట:** గజ్వేల్ నుంచి భువనగిరి వెళ్లే దారిలో ప్రమాదవశాత్తు కారులో మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తం కావడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. యాదగిరిగుట్టకు దైవ దర్శనం కోసం కొందరు కారులో బయల్దేరారు. తుర్కపల్లి సమీపంలోకి రాగానే కారు ముందు భాగం నుంచి పొగలు వచ్చాయి. ఇది గమనించిన డ్రైవర్.. కారులోని ప్రయాణికులను అప్రమత్తం చేశారు. అందరూ వెంటనే కారులోంచి దిగిపోవడంతో ముప్పు తప్పింది. ఘటనపై స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజిన్‌తో అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అదే సమయంలో అటుగా ప్రయాణిస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎవరికైనా ప్రమాదం జరిగిందా? అని ఆరా తీశారు.

# హైదరాబాద్‌కు వచ్చిన మేధా పాట్కర్

## ఆమెను అడ్డుకుని పంపించివేసిన పోలీసులు

**ప్రజానావ, హైదరాబాద్:** సామాజిక కార్యకర్త మేధాపాట్కర్ చాదర్‌ఘాట్‌లో ఒక ఇంటికి వచ్చారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఆమె ఉన్న ఇంటి వద్దకు వచ్చారు. అయితే ఆమె మూసీ సుందరీకరణ ప్రాంతానికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా సమాచారం. ఈ క్రమంలో పోలీసులు మేధాపాట్కర్‌ను అదుపులోకి తీసుకొని పంపించివేశారు. తాను తన ఫ్రెండ్స్ ఇంటికి మాత్రమే వచ్చానని మేధాపాట్కర్ చెప్పినా పోలీసులు వినలేదు. ఈ ప్రాంతంలో ఉండవద్దంటూ ఆమెను పోలీసులు పంపించి వేశారు. అంతేకాకుండా ఆమెను అదుపులోకి తీసుకుని అనేక ప్రశ్నలు వేశారు. ఈ ప్రాంతంలో ఎవరూ ఉండకూడదని వెళ్లిపోవాలన్నారు. కాగా నర్మదా బచావో అనే నినాదంతో మేధాపాట్కర్ ఓ పర్యావరణ ఉద్యమాన్ని చేపట్టారు. ఆ ఉద్యమంలో భాగంగా ఆమె హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# నిజామాబాద్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడి

## 10వేలు తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్‌ను పట్టుకున్న అధికారులు




**ప్రజానావ, నిజామాబాద్:** రూ.10 లంచం తీసుకంటూ ఓ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కన సంఘటన నిజామాబాద్‌లో సోవ–ంవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని కవితా కాంప్లెక్స్ రెండవ అంతస్తులో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి కి సంబంధించిన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ శ్రీరామరాజు సదరు వ్యక్తి వద్ద నుంచి రూ.10 వేలు లంచం డిమాండ్ చేశాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై దాడి చేసి లంచం డబ్బులతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న శ్రీరామరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# ఆస్తి కోసం తల్లి హత్య

**ప్రజానావ, హైదరాబాద్:** నవమాసాలు మోసి కనిపెంచిన తల్లిని కనికరం ఓ కసాయి హత్య చేశాడు. ఆస్తి కోసం కన్నతల్లినే కర్కశంగా కత్తితో పొడిచి చంపాడు. వివరాల్లోకి వెళ్తే… తెల్లాపూర్ దివినో విల్లాస్‌లో నివాసముం టున్న రాధిక (52) ను ఆమె కొడుకు కార్తీక్ రెడ్డి సోమవారం ఉదయం ఆస్తి కోసం తల్లితో గొడవ పడ్డాడు. ఈక్రమంలో తల్లిపై కత్తితో దాడి చేసి ఎనిమిదిసార్లు పొడిచాడు. గమనించిన స్థానికులు రాధికను హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ రాధిక మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కార్తిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, నిందితుడు మత్తు పదార్థాలు సేవిస్తూ, మద్యానికి బానిసైనట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్




- బీఆర్ఎస్‌పై విమర్శలు సిగ్గుచేటు
- వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఏ ప్రమాదం జరగ్గాకుండా 12 కిలో మీ. తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కేటీఆర్

**ప్రజానావ, హైదరాబాద్:** ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

## కరోనా కన్నా డేంజరస్ వైరస్ కాంగ్రెస్

సీఎం రేవంత్‌రెడ్డి చెత్త నిర్ణయాలతో తెలంగాణ సంక్షోభంలోకి వెళ్లిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అనే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

### పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం



**ప్రజానావ, హైదరాబాద్:** ఏపీ, తెలంగాణలో హెూరాహెూరీగా సాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నల్లగొండలో వరంగల్- ఖమ్మం- నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఓట్ల లెక్కింపు జరగనుంది. కరీంనగర్- మెదక్- ఆదిలాబాద్- నిజామాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం కరీంనగర్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సిబ్బందికి సూచించారు. ఓట్ల లెక్కింపు చేసే హాళ్లలో సీసీ కెమెరాలను, భారీ బందోబస్తు ఏర్పాటు చేశా రు. ఏపీలో.. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ స్థానాలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. గుంటూరులోని ఏసీ కాలేజీలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఏలూరులోని సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరగనుంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఆంధ్రా యూనివర్శిటీ ఈఈఈ బిల్డింగ్ లో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ స్టార్ట్ కానుంది. మూడు అంచెలుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుండగా ఫలితం తేలడానికి 10 గంటలకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించాల్సిన వస్తే.. ఫలితం మరింత ఆలస్యం కావొచ్చు. తొలి ప్రాధాన్యత ఓటుతోనే విజేత ఎవరో తేలితే.. సాయంత్రం 4 గంటలకే కౌంటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇతర ఎన్నికల ఓట్ల లెక్కింపుతో పోల్చితే ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. ఇందులో పోలైన ఓట్లలో చెల్లుబాటు అయిన ఓట్లనే పరిగణనలోకి తీసుకుంటారు. అలా ఆ ఓట్లలో సగానికంటే ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా ఆ అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో ఏ అభ్యర్థి ఈ మార్క్‌ను చేరుకోకపోతే ఎలిమినేషన్ ?ప్రక్రియను ప్రారంభిస్తారు. గెలుపు కోటాకు సరిపడినన్ని ఓట్లు ఎవరికైతే వస్తాయో అప్పటి వరకు మిగతా ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఈ విధంగా మొదటి ప్రాధాన్యత తర్వాత రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. అయితే పోటీ చేసిన అభ్యర్థుల్లో అందరికన్నా మొదటి ప్రాధాన్యత ఓట్లు తక్కువ వచ్చిన అభ్యర్థి నుంచి ఈ ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈ క్రమంలో అభ్యర్థులు సాధించిన మొదటి ప్రాధాన్యత ఓట్ల జాబితాను తయారు చేస్తారు. ఇలా చివరి అభ్యర్థికి రెండో ప్రాధాన్యత ఎవరికి వేశారనే ఓట్లను లెక్కించి ఆ ఓట్లను ఆయా అభ్యర్థుల ఖాతాలో వేస్తారు. ఇలా కింద నుంచి పై వరకు ఇదే తరహాలో లెక్కించి, ఈ ఓట్లను వారికి కలుపుతూ చివరి అభ్యర్థులను ఎలిమినేట్? చేస్తూ వెళతారు. ఒకవేళ రెండో ప్రాధాన్యత ఓట్లలోనూ మెజార్టీ ఓట్ల మార్కుకు ఏ అభ్యర్థి చేరకపోతే మూడో ప్రాధాన్యత ఓట్లను లెక్కించి ఆ అభ్యర్థులకు ఖాతాలో వేస్తారు. అప్పటికీ ఫలితం తేలకపోతే నాలుగో ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కిస్తారు. ఇలా మెజారిటీ మార్కు సంఖ్యను ఏదో ఒక అభ్యర్థి చేరేవరకు ఎలిమినేషన్?ప్రక్రియ సాగుతుంది. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటముల్లో మొదటి ప్రాధాన్యంతో పాటు ఇతర ప్రాధాన్యత ఓట్లు కూడా చాలా కీలకం అవుతాయి.

# కేటీఆర్ సూచనతో కదిలిన అధికారులు

### రంగనాయక సాగర్ కాలువను సందర్శించిన అధికార యంత్రాంగం



**ప్రజానావ, హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూచనతో అధికారులు కదిలారు. నిన్న సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్‌ను రంగనాయక సాగర్ నుంచి నీళ్లు ఇప్పించాలని తంగళ్లపల్లి మండలంలోని జిల్లెళ్ల, నేరెళ్ల, చిన్న లింగాపూర్, రామచంద్రపురం, దాచారం రైతులు కోరిన విషయం తెలిసిందే. స్పందించిన కేటీఆర్ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి నీళ్లు అందివ్వాలని సూచించారు. దీంతో సోమవారం జక్కాపూర్‌లోని రంగనాయక సాగర్ కాల్వను ఎస్ఈ రవీందర్, అధికారులు తంగళ్లపల్లి మండలంలో రైతులుతో కలిసి సందర్శించారు. కాలువను పరిశీలించి నీటి సరఫరా చేస్తామని, నీటి ఫ్లో కూడా పెంచుతామని పేర్కొన్నారు. రంగనాయక సాగర్ కాల్వ నుంచి జిల్లెళ్ల వరకు నీటి సరఫరా చేస్తామని, కాలువలో భూములు కోల్పోయిన రైతులకు, పెండింగ్‌లో ఉన్న భూ పరిహారం రూ.55 లక్షలు రైతులకు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రంగనాయక సార్ కాలువ ద్వారా అందరికీ సమానంగా నీటి సరఫరా చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు తంగళ్లపల్లి మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో మాజీ సర్పంచ్ మాట్ల మధు, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఏనుగు రాజేశ్వరరావు, రైతులు ఉన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం**

**ప్రజానావ, పెద్దపల్లి:** అసమర్థ కాంగ్రెస్ పాలనతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వాయర్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయిం చడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్



# 8లోపు టైమ్ ఇస్తున్నాం..

- ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- లేకపోతే సోనియాగాంధీకి లక్ష పోస్టుకార్డులు పంపుతాం
- ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రజానావ, హైదరాబాద్:** మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు.జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు.



మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్‌దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంనటే కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ధాంబికాలు పలుకుతున్నదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఆ పోస్టులను సృష్టించారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ చేయడం లేదని, దీంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని తెలిపారు.

# తెలంగాణ విద్యార్థులకే 100 శాతం సీట్లు


### తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజయవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీపడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టికెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..




## సంపాదకీయం



# ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు!

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారులో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమాన్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల పక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయటపడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్టంగా, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నకుంటారు.



# మత్స్యావతారంలో స్వామివారు

**ప్రజానావ, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. 3వ రోజు సోమవారం స్వామి వారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి శేష వాహన సేవలో తిరుమాఢ వీధుల్లో ఊరేగారు. సాయంత్రం నిత్యహెూమం, చతు స్థానార్చనలు నిర్వహించారు. వైకుంఠంలో స్వామివారికి నిరంతరం సేవా కైంకర్యాలు చేసిన వ్యక్తి అనంతుడు. అతనే ఆది శేషు. అలాంటి ఆదిశేషుడిలో ప్రవాసుదేవుడిలా స్వామివారిని అలంకరించి ఆస్థానం చేశారు. వేదాలు, పురాణాలతో ప్రార్థించారు. భక్తజన బాంధవుడు లక్ష్మీనారసింహుడు ప్రీతిపాత్రమైన శేష వాహనుడిపై తిరు మాఢ వీధుల్లో ఊరేగారు. బ్రహ్మోత్సవ శుభరాత్రుల్లో యాదగిరిగుట్ట కొండపై జ్వాలాకృతిలో సర్పాకారంలో వెలసిన స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా ఆదిశేష వాహనాన్ని భక్తులు కనులారా దర్శించుకున్నారు.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

## జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం

## తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు



**చెన్నై:** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మ-రోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేందప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి

## అయోధ్య, కుంభమేళాకు హాజరు కాని నేతలు

## విమర్శలు ఎక్కుపెట్టిన బీజేపీ

**న్యూఢిల్లీ:** కుంభమేళా, అయోధ్య కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరు కాకపోవడంపై బీజేపీ మరోమారు విమర్శలు గుప్పించంది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య మరోసారి మాటల యుద్ధం నడుస్తోంది. ప్రధాని మోడీ గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా కాంగ్రెస్‌పై బీజేపీ మాటల దాడి చేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించింది. 2024లో అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి వారు హాజరకాలేదు. 2025లో మహా కుంభమేళాకు కాంగ్రెస్ నాయకులు హాజరుకాలేదని.. వాళ్లంతా హిందూ వ్యతిరేకులని బీజేపీ ధ్వజమెత్తింది. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఫొటోలు పెట్టి విమర్శలు చేసింది. రాహుల్ గాంధీ కుటుంబం మొత్తం హిందూ మతాన్ని వ్యతిరేకిస్తుంది. వారు బాబర్ నిర్మించిన మసీదుకు మూడుసార్లు వెళ్లారు కానీ రాముడి ఆలయంలో శ్రీరాముని దర్శనం కోసం వెళ్లలేదు. రాహుల్ గాంధీ తరచుగా రాయ్‌బరేలికి వెళ్తారు. కానీ ఆయన ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా జరిగే ప్రదేశానికి వెళ్లలేకపోయారు. ఇది కేవలం 2 గంటల రెండు నిమిషాల 120 కి.మీ. దూరంలో ఉంది' అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు ఇక హిందీ పోస్టులో బీజేపీ మరో విమర్శ చేసింది. 'శతాబ్దాల పోరాటం మరియు నిరీక్షణ తర్వాత అయోధ్యలో ఒక గొప్ప రామాలయం నిర్మించబడింది. మోడీ చేతుల మీదుగా జనవరి 22, 2024న రామ్‌లాలా ప్రాణ ప్రతిష్ట జరిగింది. కానీ ఆలయ నిర్మాణాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే కాంగ్రెస్, రాహుల్ గాంధీ ఆహ్వానం అందుకున్న తర్వాత కూడా వేడుకకు హాజరు కాలేదు. కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును సంతృప్తి పరచుకోవడానికి హిందువుల మనోభావాలను ఎప్పుడూ దెబ్బతీస్తుంది' అని బీజేపీ పేర్కొంది. బీజేపీ విమర్శలను మల్లిఖార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే ఖండించారు. బీజేపీ వాదన ప్రకారం.. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి వంటి మిత్రపక్షాల నాయకులు కూడా కుంభమేళాకు హాజరుకాలేదు. వీళ్లను కూడా హిందూ వ్యతిరేకులుగా పరిగణించాలా.. అని బీజేపీని ప్రశ్నించారు.


# వైభవంగా ఆస్కార్ అవార్డుల సంబరం

## ఆనోరా మూవీకి అవార్డుల పంట

## అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక



**లాస్‌ఏంజిల్స్:** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన





ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷-డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్మాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్సునూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

# మరింత షైన్ అవుతున్న వరుణ్..

## టాక్ ఆఫ్ ద టౌన్ గా నిలుస్తున్న చక్రవర్తి

**దుబాయ్:** గతేడాది కాలం నుంచి భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టాక్ ఆఫ్ ద టౌన్ గా నిలుస్తున్నాడు. వికెట్ల పంట పండిస్తూ దూసుకెళుతున్నాడు. ఇప్పటికే టీ20ల్లో తన సుస్థిరం చేసుకోగా, వన్డేల్లోనూ ఎంట్రీ బలంగా ఇచ్చాడు. తాజాగా న్యూజిలాండ్ తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఐదు వికెట్లతో సత్తా చాటాడు. అయితే టీ20లకు, వన్డేలకు బౌలింగ్ లో వైవిధ్యం చూపిస్తున్నట్లు పేర్కొన్నాడు. ముఖ్యంగా వన్డేల్లో ఒకే రకమైన వేరియేషన్ కు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నాడు. రెండు ఫార్మాట్లు వేర్వేరని, అందుకే భిన్న రకాలైన వేరియేషన్లను అమ్ముల పొదిలో ఉంచుకున్నానని పేర్కొన్నాడు. ఇక కివీస్ తో వరుణ్ చక్రవర్తిని తుదిజట్టులోకి తీసుకుంటారని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంచనా వేశాడు. అతని గెస్ ఫలించి వరుణ్ ఈ మ్యాచ్ లో ఆడాడు. అలాగే ఐదు వికెట్లతో సత్తా చాటి, ఆడిన తొలి ఐసీసీ వన్డే టోర్నీలోనే ఘనంగా తన ఎంట్రీ చాటుకున్నాడు. గతేడాది టీఎన్ పీఎల్ సందర్భంగా దిండిగుల్ జట్టుకు వీరిద్దరూ కలిసి ఆడారు. అప్పటి నుంచే వరుణ్ తో అశ్విన్ కు సాన్నిహిత్యం ఉంది. ఐసీసీ టోర్నీలో ఆడటంతోనే వరుణ్ ఎమోషనల్ అయ్యాడు. నిజానికి మూడేళ్ల కిందటే తను తొలిసారిగా ఐసీసీ టోర్నీ ఆడాడు. దుబాయ్ లో జరిగిన టీ20 ప్రపంచకప్ లో ఆడిన వరుణ్ కు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. ఆ టోర్నీలో ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో విమర్శలు చెలరేగడంతో తను తెరమరుగయ్యాడు. ఆ తర్వాత జాతీయ జట్టులోకి రావడానికి మూడేళ్ల టైం పట్టింది. ఇక గతేడాది సౌతాఫ్రికా టూర్ నుంచి షైన్ అవుతున్న వరుణ్.. తన జోరుతో వన్డేల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చాడు. ఈ టోర్నీలో భారత్ తరపున అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన (5-42) తనదే కావడం విశేషం. ఓవరాల్ గా కివీస్ పేసర్ మ్యాట్ హెన్రీ (5-42)తో కలిసి బెస్టింగ్ బౌలింగ్ లో తను సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు. ఇక కివీస్ తో మ్యాచ్ లో తను తొలుత గతం గుర్తుకొచ్చి, ఎమోషనల్ అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తదితరులు తన దగ్గరకొచ్చి ధైర్యం చెప్పారని చెప్పుకొచ్చాడు. డార్క్ హార్స్ గా బరిలోకి దిగిన వరుణ్ సత్తా చాటడంతో ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగే సెమీ ఫైనల్ కు జట్టు సెలెక్షన్ క్లిష్టంగా మారిపోయింది. కివీస్ తో మ్యాచ్ లో నలుగురితో ఆడిన ఫలితం రాబట్టిన టీమిండియా, అదే వ్యూహంతో బరిలోకి దిగాలని పలువురు సూచిస్తున్నారు. దీంతో హర్షిత్ రాణా మరోసారి రిజర్వ్ కు పరిమితమయ్యే అవకాశముంది. ఏదేమైనా అన్ని రంగాల్లో బలంగా ఉన్న టీమిండియా.. రేపటి మ్యాచ్ లో ఫేవరెట్ గా బరిలోకి దిగుతోంది. మరో సెమీస్ లో సౌతాఫ్రికాతో న్యూజిలాండ్ .. లాహోర్లో తలపడనుంది.



# ఆన్‌లైన్ సెంటర్లే లక్ష్యంగా సైబర్ నేరాలు

- ఐదుగురిపై కేసు.. నలుగురి అరెస్టు, పరారీలో మరొకరు
- నిందితులపై ఎన్‌సీఆర్పీలో 54 ఫిర్యాదులు
- రూ.30లక్షలకు పైగా మోసాలు
- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడి



**ప్రజానావ, సిరిసిల్ల:** ఆన్‌లైన్ సెంటర్లే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. వీరిలో నలుగురిని అరెస్టు చేయగా, ఒకరు పరారీలో ఉన్నట్లు చెప్పారు. నిందితులపై దేశవ్యాప్తంగా ఎన్‌సీఆర్పీ (నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్)లో 54 ఫిర్యాదులు ఉండగా, ఇప్పటివరకు రూ.30లక్షలకు పైగా మోసం చేశారు. నిందితుల వివరాలను ఎస్పీ సోమవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వేదిరకు చెందిన దాసరి మురళి మహారాష్ట్ర భీవండిలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నడుపుతూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు. ఈ క్రమంలో సులభమైన మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో భీవండికి చెందిన చిరాగ్ రమేశ్ పెథాడ్ పేటాడ్ (25), విలేశ్ పటేల్ (30), నీలేష్ జైసింగ్ (34), జితేంద్ర సోమాభాయ్ (43)లతో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. మురళి ఆన్‌లైన్ సెంటర్లను లక్ష్యంగా చేసుకొని మొదటగా వారికి ఫోన్‌చేసి తనని తను ఒక ఉన్నతస్థాయి వ్యక్తిగా పరిచయం చేసుకునేవాడు. రోజువారీగా తనకు ఆన్‌లైన్ లావాదేవీలు ఎక్కువగా ఉంటాయని, మా వారితో డబ్బులు పంపిస్తే కమీషన్ పద్ధతిలో ఆన్‌లైన్‌లో విలేశ్ పటేల్, చిరాగ్ రమేశ్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ ల అకౌంట్లలోకి బదిలీ అయ్యేలా చేయాలని వారిని నమ్మించేవాడు. వారు ముందు డబ్బులు అకౌంట్లలోకి వేసిన తర్వాత వారికి ఎలాంటి డబ్బు ఇవ్వకుండా వచ్చిన నగదును ఐదుగురు పంచుకుంటూ మోసాలకు పాల్పడేవారు. ఈ క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారంలోని ఒక ఆన్‌లైన్ సెంటర్‌తో పాటు సిరిసిల్లలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని దాసరి మురళి గ్యాంగ్ మోసానికి పాల్పడింది. అగ్రహారంలోని ఆన్‌లైన్ సెంటర్ కు సంబంధించిన చీర్లవంచ ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన ఇనుకొండ మహేశ్‌కు ఫోన్ ద్వారా తను సిరిసిల్ల సివిల్ హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్ రాజిరెడ్డి అని పరిచయం చేసుకొని ఫోన్‌లో మాట్లాడి మీ షాపులో డబ్బులు చేతికిస్తే నా అకౌంట్‌కు కమీషన్ తీసుకొని మనీ ట్రాన్స్‌ఫర్ చేస్తారా అని అడగడంతో మహేశ్ అందుకు ఒప్పుకున్నాడు. దీంతో తాను ఓ వ్యక్తిని పంపిస్తాను అతను మీకు డబ్బు ఇస్తాడని నమ్మిస్తాడు. ఇలాగే నిందితుడు సిరిసిల్లకు చెందిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు చెందిన యజమానికి ఫోన్ చేసి తను డిగ్రీ కాలేజ్ రాజిరెడ్డి సార్ గా పరిచయం చేసుకొని, 110 బిర్యానీలు పార్సెల్ ఆర్డర్ కావాలని అడగ్గా, అడ్వాన్స్ పంపమని కోరడంతో అగ్రహారం డిగ్రీ కాలేజ్ ఎదురుగా మహేశ్ ఆన్‌లైన్ సెంటర్ కు ఫోన్ చేస్తే అతడు అడ్వాన్స్ గా రూ.5వేలు ఇస్తాడని చెబుతాడు. దాసరి మురళి చెప్పినట్లుగానే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని ఇనుకొండ మహేశ్ ఆన్‌లైన్ సెంటర్ కు వెళ్లి నిందితుడికి ఫోన్ చేసి మహేశ్‌ను ఇవ్వడంతో నిందితుడు చెప్పినట్లుగా ఒకసారి రూ.25వేలు, మరోసారి రూ.40 వేలు.. మొత్తం రూ.65 వేలను నిందితుడు చెప్పిన అకౌంట్‌కి గూగుల్ పే ద్వారా ట్రాన్స్‌ఫర్ చేశాడు. అనంతరం ఫాస్ట్ సెంటర్ యజమానిని రూ.65వేలు ఇవ్వాలని కోరగా, బిర్యానీ ఆర్డర్ కోసం మీరే నాకు రూ.5వేలు ఇవ్వాలని ఎదురు ప్రశ్నించడంతో ఇద్దరు మోసపోయామని గ్రహించారు. వెంటనే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, సైబర్ సెల్ టీం జునైద్, గంగి రెడ్డి, మహేశ్, వేములవాడ పట్టణ ఎస్ఐ ప్రేమానందం, సంపత్‌లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతికత ఆధారంగా సోమవారం భీవండిలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు చెప్పారు. పరారీలో ఉన్న దాసరి మురళిని త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ ఐదుగురు నిందుతులపై దేశవ్యాప్తంగా ఎన్‌సీఆర్పీలో 54 ఫిర్యాదులు ఉన్నాయని, దాదాపు రూ.30 లక్షలకు పైగా మోసాలకు పాల్పడ్డారని పోలీసులు వివరించారు. ఈ ఐదుగురు నిందుతుల వెనుక ఉండి ప్రధాన పాత్ర పోషించిన గుజరాత్ రాష్టానికి చెందిన కీలక నిందుతుడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి త్వరలో పట్టుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రత్యేక బృందాన్ని ఎస్పీ అభినందించారు. మీడియా సమావేశంలో ఎస్పీతో పాటు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ఐ ప్రేమనందం, సైబర్ ఎస్.ఐ జునైద్, కానిస్టేబుళ్లు గంగిరెడ్డి, మహేశ్, సంపత్ పాల్గొన్నారు.

# టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- నూతన కానిస్టేబుళ్లకు రైటర్ శిక్షణ




**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు రెండోదశ రైటర్స్ శిక్షణలో భాగంగా 15 రోజుల శిక్షణను జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. నమోదైన ప్రతి కేసులో ఫిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్, ఛార్జ్ షీట్ వరకు ఏ విధంగా చేయాలి.. ఏయే అంశాలు క్రోడికరించాలి, నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి, పంచనామా ఎలా చేయాలనే తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర ఛేదనలో సాక్షాధారాలు సేకరించడం, కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడంతో నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలు, వివిధ నేరస్థలలు సందర్శించిన సమయంలో సాక్షాధారాలు ఏ విధంగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏయే వస్తువులు స్వాధీన చేసుకోవాలి, నేర స్థలంలో ఏయే విషయాలు గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి, ఫోరెన్సిక్ ల్యాబ్‌కు ఏమేం పంపించాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎస్పీ వెంట ఇన్‌స్పెక్టర్ మధుకర్, సిబ్బంది ఉన్నారు.

# మహంకాళి, మల్లికార్జున స్వామి జాతరలలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ప్రజానావ,కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం దేవుని తండా, జై సేవాలాల్ ఊరు తండాలో మహంకాళి దేవాలయంలో శ్రీ భద్రకాళి యంత్ర ప్రతిష్టాపన, మల్కపేట, గ్రామంలో బొల్లి గుట్ట మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలోరాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు

సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట,గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు. స్వామివారి ఆశీస్సులను తీసుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఇక్కడ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ, మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, మండల సెక్రెటరీ వేల్పుల తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, నాయకులు సందేవేని రాజు, సిరిసిల్ల వంశీ,వేణు,మైపాల్,జలంధర్, వెలిశాల రవి,బొల్లారం తిరుపతి, నర్సింగం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం చేసేందుకే గ్రీవెన్స్ డే



**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించేలా ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుంచి 3:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 16 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామని ఎస్పీ వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# అనుమానాస్పదంగా వివాహిత మృతి



**ప్రజానావ, పెంచికల్ పేట్ :** అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మృతి చెందిన ఘటన సోమవారం పెంచికల్ పేట్ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లోడ్డుపల్లి గ్రామానికి చెందిన గుర్ల లలిత (35) అనే వివాహిత గ్రామ సమీప పంట చేన్లో మామిడి చెట్టు వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. సోమవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం అటుగా వెళ్లిన మృతురాలి అత్త లక్ష్మి మృతదేయాన్ని చూసి కుటుంబీకులకు పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటా హుటిగా సంఘటన స్థలానికి సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కొమురయ్య చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూ టీమ్స్ సహాయంతో విచారణ జరిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాగజ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి తాను బాయి తన బిడ్డను అల్లుడు గణేశే హతమార్చాడని గత కొన్ని రోజులుగా అనుమానంతో వేధిస్తున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# కరాటే పోటీల్లో ప్రతిభను చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



**ప్రజానావ, మంచిర్యాల:** మంచిర్యాల పట్టణంలోని ఎఫ్ సీఏ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన నేషనల్ ఇన్విటేషన్ కరాటే పోటీలలో లక్ష్మీ నగర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఛాంపియన్షిప్ సాధించి తన ప్రతిభను చాటారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ఉద్దేశించి ఏజి ఎం అరవింద్ రెడ్డి సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కరాటే విన్యాసాన్ని నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ చేసుకోవడానికి ఆయుధం లా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన టువంటి విద్యార్థులను అభినందించారు. పాఠశాల డివిజనల్ మేనేజర్ సదాశివరెడ్డి, ప్రిన్సిపాల్ అ యూబ్, ప్రైమరీ ఇంచార్జ్ విద్యార్థులను ప్రశంసించారు.

# కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

## ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయి

## తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజషన్ జిల్లా అధ్యక్షుడు జాడి వెంకటేష్

**ప్రజానావ, సికింద్రాబాద్:** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ముషీరాబాద్ మండలానికి సంబంధించిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని దాదాపు రూ. 1.79కోట్ల వి లువజేసే 179 కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను కార్పొరేటర్లు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ పేదలకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ వరప్రసాదంగా నిలుస్తుందన్నారు. పేద ప్రజల పిల్లల పెళ్లిళ్ల ఖర్చు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే గత ప్రభుత్వంలో నాటి సీఎం కేసీఆర్ ఈ అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్, రాసురి సునీత రమేశ్, తహసీల్దార్ ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు

- ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- రాబోయే 10 రోజులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
- రిజర్వాయర్ల నుంచి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి
- యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల సందర్శనపై సీఎస్ వీడియో కాన్ఫరెన్స్
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరు



**ప్రజానావ, సిరిసిల్ల:** చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం యాసంగి సాగు నీటి సరఫరా, నీటి పారుదల శాఖ పని తీరు, సంక్షేమ హాస్టళ్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రణపై ఆమె జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆయా శాఖ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షించాలని సూచించారు. యాసంగిలో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సీఎస్ ఆదేశించారు.

### సన్నద్ధంగా ఉండాలి

ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సీఎస్ తెలిపారు.

### విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ: కలెక్టర్

జిల్లాలోని 43 రెసిడెన్సీ హాస్టల్లోని విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్, ఇతర శాఖల జిల్లా అధికారులతో కమిటీ వేసి నిత్యం తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ అలాగే ఇతర విద్యాలయాలను నిత్యం ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రెసిడెన్షియల్ హాస్టల్లో ఎలాంటి ఇబ్బంది లేవని స్పష్టం చేశారు. విద్యుత్ కోతలు లేవని, నీటి సరఫరా లో ఇబ్బందులు లేవని వివరించారు. జిల్లాలో గతేడాది రబీ సీజన్లో 1,74,000 ఎకరాల్లో పంటలు సాగు చేశారని, ఈ ఏడాది రబీ సీజన్లో 1,79,000 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు.



# ప్రజావాణికి 108 దరఖాస్తులు

## అర్జీలు స్వీకరించిన కలెక్టర్.. • త్వరితగతిన పరిష్కారానికి ఆదేశాలు

**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 108 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 45, మున్సిపల్ సిరిసిల్ల 14, జిల్లా సంక్షేమ శాఖ, ఉపాధి కల్పన శాఖ, ఎస్డీసీకి 6, విద్యాశాఖకు 5 , ఎస్పీ ఆఫీస్ కు 4, నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ, ఎంపీడీవో తంగళ్లపల్లికి 3, డీఆర్డీఓ, రిజిస్టర్, సెస్ కు 2, సర్వేశాఖ, ఆర్అండ్బీ, జిల్లా పౌరసరఫరాల శాఖ, పిఓ డీపీఓ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, స్సీ కార్పొరేషన్ కు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు పరికరాల అందజేత

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఇద్దరు దివ్యాంగులకు పరికరాలు అందజేశారు. ఎల్లారెడ్డి పేట మండలం గొల్లపల్లికి చెందిన దాసరి పవన్ అనే బాలుడు పుట్టుక తోనే నడవలేని స్థితిలో ఉన్నాడు. తనకు వీల్ చైర్ ఇప్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు విన్నవించాడు. తనకు మ్యానువల్ ట్రై సైకిల్ ఇప్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వేములవాడ లోని సాయి నగర్ కు చెందిన లేదేళ్ల రమేష్ విన్నవించాడు. కలెక్టర్ ఆదేశాల మేరకు దాసరి పవన్ కు వీల్ చైర్, లేదేళ్ల రమేష్ కు మ్యానువల్ ట్రై సైకిల్, సంక క్రర జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అందజేశారు. తమకు వీల్ చైర్, ట్రై సైకిల్ అందించి, ఆదుకున్న కలెక్టర్ కు వారిద్దరూ కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజ అభివృద్ధికి మూలం సైన్స్

## ప్రధానోపాధ్యాయుడు బన్నాజీ

**ప్రజానావ, వేములవాడ:** సమాజ అభివృద్ధికి మూలం సైన్సేనని వేములవాడ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బన్నాజీ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు సోమవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఇందులో 150 ప్రదర్శనలను ఉంచారు. ఈ సందర్భంగా 'గొప్ప శాస్త్రవేత్తలు.. వారి పరిశోధనలు' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం ముగింపు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ సైన్స్ దినదినభివృద్ధి చెందుతూ నేడు మనం అనుభవిస్తున్న అనేక సౌకర్యాలు అధించిందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ అభివృద్ధి చెంది దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతారన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సైన్స్ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, బాలరాజు, రాధికా, అరుంధతి, హరికృష్ణ, యాదగిరి, సత్యనారాయణ, మాధవి, సరళ, సరిత, స్వాతి, రవీందర్రావు, సవిత, సీఆర్పీ ఆకుల శ్రీనివాస్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు యూడీఐడీ జారీకి అన్ని ఏర్పాట్లు చేయాలి

**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రతి దివ్యాంగుడికి యూడీఐడీ జారీకి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ (యూడీఐడీ)పై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్, వారి పూర్తి వివరాలు జనరేట్ పోర్టల్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. దృష్టి, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి, అంగవైకల్యం, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి (యూడీఐడీ) కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నూతనంగా కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడీఐడీ జనరేట్ చేస్తారని వివరించారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులు, పంచాయతీ కార్యదర్శుకు, వీఓఏలు, సీసీలు, ఎంపీడీవోలు, ఏడీఎంలకు యూడీఐడీ దరఖాస్తుల నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు.



ఆసుపత్రిలో యూడీఐడీ నిర్ధారణ ప్రక్రియ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు, తాగు నీరు ఇతర వసతులు కల్పించాలని ఆదేశించారు. నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. నూతనంగా యూడీఐడీ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడీఐడీ కార్డు జనరెట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సిరిసిల్ల సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..





- బలంగా టీమ్ఇండియా బ్యాటింగ్ విభాగం!
- తొలి సెమీఫైనల్‌లో ఇరుజట్లు అమీతుమీ
- పలు మార్పులతో బరిలోకి భారత్
- కేఎల్ రాహుల్‌ను ఉద్వాసన పలికే అవకాశం
- రిషబ్ పంత్‌కు చాన్స్ ఇవ్వనున్న మేనేజ్మెంట్
- దుబాయ్ వేదికగా నేడు మ్యాచ్

# హ్యాట్రిక్ విజయాలతో టీమిండియా జోష్

## ఆస్ట్రేలియాతో సమరానికి భారత్ సిద్ధం

**దుబాయ్:** ఐసీసీ టోర్నీల నాకౌట్ మ్యాచ్‌ల్లో ప్రధాన అడ్డంకిగా నిలిచే ఆస్ట్రేలియా జట్టుతో భారత్ మరోసారి సమరానికి సిద్ధమవుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్‌లో దుబాయ్ వేదికగా ఇరుజట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. గత రికార్డులు చూస్తూ టీమ్?ఇండియాపై ఆస్ట్రేలియాదే పైచేయిగా ఉంది. ఐసీసీ ఈవెంట్ల నాకౌట్ మ్యాచ్‌ల్లో చివరిసారిగా 2011 ప్రపంచకప్ క్వార్టర్‌ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై భారత్ నెగ్గింది. 2015 వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్, 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్, అదే ఏడాది వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ తుదిపోరులో కంగారూల చేతిలో టీమ్ఇండియా ఓటమిపాలైంది. ఈసారి బలమైన స్పిన్ బౌలింగ్‌తో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టాలని భారత్ యోచిస్తోంది. పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ వంటి ప్రధాన ఆటగాళ్లు లేకపోయినా ఈ టోర్నీలో ఆస్ట్రేలియా జట్టు బలంగానే కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌పై 350కిపైగా భారీ లక్ష్యాన్ని ఛేదించింది. గ్రూప్ స్టేజ్‌లో హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమ్ఇండియా జోష్ మీదుంది. న్యూజిలాండ్‌పై ఓ మోస్తరు లక్ష్యం నిర్దేశించి మరీ కివీస్‌ను ఓడించింది. టోర్నమెంట్‌కు ముందు జట్టులో ఐదుగురు స్పిన్నర్లను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు అదే స్పిన్ విభాగం జట్టుకు అండగా నిలుస్తోంది. దుబాయ్‌లోని స్లో పిచ్‌లపై మాస్టర్ స్ట్రోక్‌గా నిలుస్తోంది. ఈ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు దుబాయ్‌లోనే ఆడుతుండటం కూడా పిచ్ పరిస్థితులపై అవగాహన కలిగేలా చేసి టీమ్ఇండియాకు కలిసి వస్తోంది. న్యూజిలాండ్‌పై నలుగురు స్పిన్నర్లను ఆడించాలని తీసుకున్న నిర్ణయం భారత్‌కు అనుకూలాంశంగా మారింది. ఆ మ్యాచ్‌లో స్పిన్నర్లు 9 వికెట్లు పడగొట్టారు. వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లతో సత్తా చాటాడు. ఆస్ట్రేలియాతో జరిగే సెమీఫైనల్‌లో కూడా నలుగురు స్పిన్నర్లతో భారత్ బరిలోకి దిగుతుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది. ఆస్ట్రేలియా జట్టులో మాత్రం ఆడం జంపా ఒక్కడే స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ఉన్నాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్, ట్రావిస్ హెడ్ పార్ట్‌టైమర్లుగా సేవలందించనున్నారు. ఆస్ట్రేలియా బౌలర్లు ఇంగ్లాండ్ బ్యాటర్లకు 352 పరుగులు, అఫ్గానిస్థాన్ బ్యాటర్లకు 273 పరుగులు సమర్పించుకున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్, శుభమన్ గిల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాతో కూడిన భారత బ్యాటింగ్ విభాగం బలంగా కనిపిస్తోంది. ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్‌ను కట్టడి చేయడంపైనే భారత బౌలర్లు ప్రధానంగా దృష్టిసారించాల్సి ఉంది. మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ వంటి పేసర్లు లేకపోవడం వల్ల ఆ జట్టు ఫాస్ట్ బౌలింగ్ బలహీనంగా మారింది. వీరంతా గాయాల కారణంగా టోర్నీకి ముందే దూరమయ్యారు. స్పెన్సర్ జాన్స్, నాథన్ ఎల్లిస్, డ్వారిషూస్ ఉన్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో వారికి అనుభవం తక్కువ. అయితే ఆస్ట్రేలియాకు బ్యాటింగే ప్రధాన బలం. భారత్‌పై దూకుడుగా ఆడే ట్రావిస్ హెడ్ ఫామ్‌లోకి వచ్చాడు. మిడిలార్డర్‌లో లబుషేన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కేరీ అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లు. ఫామ్ లేక ఇబ్బంది పడిన గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా బ్యాట్ ఝుళిపించడం మొదలుపెట్టాడు. కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఫామ్‌తో సంబంధం లేకుండా ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరుగులు రాబట్టగలిగే క్లాస్ ఆటగాడు. ఐసీసీ నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆ రోజు ఎవరు బాగా ఆడితే వారికే విజయం వరిస్తుంది. ఇందుకు గత వన్డే ప్రపంచకప్ ఫైనలే ప్రత్యక్ష ఉదాహరణ. అప్పటివరకు వరుసగా పది మ్యాచుల్లో గెలిచి ఫైనల్‌కు వచ్చిన టీమ్ఇండియాను ఆసీస్ ఓడించింది. స్వదేశంలో జరిగినప్పటికీ భారత్ పరాజయం పాలైంది. ఐసీసీ టోర్నీలంటే పూర్తి శక్తిసామర్థ్యాలను ప్రదర్శించి ఆడటం ఆస్ట్రేలియా ప్రత్యేకత. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోవాలంటే ముందుగా ఆస్ట్రేలియా అనే అడ్డంకిని టీమ్ఇండియా అధిగమించాలి. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్స్?కు ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. గ్రూప్? స్టేజ్?లో అఫ్గానిస్థాన్?తో మ్యాచ్?లో గాయపడిన ఆల్?రౌండర్? మ్యాథ్యూ షార్ట్ రిప్లేస్?మెంట్?ను అనౌన్స్? చేసింది. సెమీఫైనల్?లో షార్ట్ స్థానాన్ని 23ఏళ్ల కూపర్ కొనొలీ భర్తీ చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా ప్రకటించింది. లెఫ్ట్ ఆర్మ్? స్పిన్ ఆల్?రౌండర్? అయిన కూపర్ 2024లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అతడు ఇప్పటివరకూ 1 టెస్టు, 3 వన్డే, 2 టీ20 మ్యాచ్?ల్లో ఆసీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. దుబాయ్ పిచ్? స్పిన్?కు అనుకూలిస్తుండడం వల్ల ఆసీస్ కూపర్? వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కాగా, తొలి సెమీస్?లో ఆస్ట్రేలియా, భారత్?ను ఢీ కొట్టనుంది. ఇరుజట్ల మధ్య దుబాయ్ వేదికగా మార్చి 4న ఈ మ్యాచ్? జరగనుంది. ఈ మ్యాచ్ కోసం టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు చూడవచ్చు. ఓపెనింగ్ గురించి మాట్లాడుకుంటే, కెప్టెన్, వైస్ కెప్టెన్ జోడీ మరోసారి కనిపిస్తుంది. రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్ టీం ఇండియా తరపున ఓపెనింగ్‌లు చేయనున్నారు. ఆ తర్వాత, మూడవ స్థానంలో విరాట్ కోహ్లీ, నాలుగో స్థానంలో శ్రేయాస్ అయ్యర్ ప్లేయింగ్ ఎలెవన్‌లో భాగమవుతారు. ఈసారి, ఐదవ స్థానంలో మార్పు కనిపిస్తుంది. కేఎల్ రాహుల్‌ను తొలగించే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ సిరీస్ నుంచి అతనికి నిరంతర అవకాశాలు లభించాయి. కానీ, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతన్ని తొలగించి, రిషబ్ పంత్‌కు అవకాశం ఇవ్వవచ్చు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్లుగా ఆడుతున్నారు. కుల్దీప్ యాదవ్‌ను తొలగించే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను వికెట్లు తీసుకున్నాడు. కానీ, అతను చాలా ఖరీదైనవాడని నిరూపించుకున్నాడు. సెమీ-ఫైనల్స్‌కు అతన్ని తొలగించి, హర్షిత్ రాణా లేదా అర్ష్‌దీప్ సింగ్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. వరుణ్ చక్రవర్తి మూడో స్పిన్నర్‌గా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటాడు. న్యూజిలాండ్‌పై 5 వికెట్లు పడగొట్టడం ద్వారా, అతను జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఆ తర్వాత, మహ్మద్ షమీ కూడా ఆడుతున్నట్లు కనిపిస్తుంది.



### భారత తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మహమ్మద్ షమీ/ హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తీ.

**ఆస్ట్రేలియా జట్టు :** స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ కారీ, కూపర్ కొనొలి, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్నస్ లాబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, తన్వీర్ సంఘ, ఆడమ్ జంపా



# పరమ చెత్త కెప్టెన్ రోహిత్ శర్మ

## కాంగ్రెస్ మహిళ నేత షామా సంచలన వ్యాఖ్యలు

**న్యూ ఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై కాంగ్రెస్ మహిళా నేత డాక్టర్ షామా మొహమ్మద్ చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. రోహిత్ శర్మ ఫ్యాట్ గా ఉంటాడని, బరువు తగ్గాలని ఆమె అన్నారు. రోహిత్ ఏదో లక్కీగా కెప్టెన్ అయ్యాడంటూ ఆమె చేసిన కామెంట్స్ రాజకీయ దూమరాన్ని రేపాయి. సచిన్, కోహ్లీ, ధోనీలతో పోలిస్తే రోహిత్ జస్ట్ యావరేజ్ ఆటగాడని షామా మొహమ్మద్ అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు అత్యంత ఆకట్టుకోలేని కెప్టెన్ అతనేని ఆమె చెప్పుకోచ్చారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ 17 బంతుల్లో 15 పరుగులు చేసి ఔటైన తర్వాత కాంగ్రెస్ నాయకురాలు ఈ కామెంట్స్ చేశారు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ 44 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ షామా తన పోస్టులో శర్మపై విమర్శలు గుప్పిస్తూ, రోహిత్ శర్మ లావుగా ఉన్నాడని బరువు తగ్గాలని ఇండియన్ క్రికెట్ లో ఇప్పటివరకు అత్యంత ఆకట్టుకోలేని కెప్టెన్ అని ఆమె కామెంట్ చేశారు. దీంతో ఆమె చేసిన కామెంట్స్ పై బీజేపీ నాయకులు మండిపడుతున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేసే మీకు కెప్టెన్సీ గురించి ఏం తెలుస్తుందంటూ బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి అన్నారు. బీజేపీ నేత షెహజాద్ పూనవాలా స్పందిస్తూ, "రాహుల్ గాంధీ కెప్టెన్సీలో ఢిల్లీ ఎన్నికల్లో 3సార్లు డకౌట్ అయినవారు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి మాట్లాడటం సిగ్గుచేటు " అని అన్నారు. దీంతో తాను చేసిన కామెంట్స్ కు తీవ్ర విమర్శలు రావడంతో షామా మొహమ్మద్ వాటిని తిప్పికొట్టడానికి ప్రయత్నించారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ తనకు ఉందంటూ చెప్పుకొచ్చారు. రోహిత్ ఫిట్‌నెస్ గురించి తాను సాధారణ ట్వీట్ మాత్రమే చేశానని.. ఇది బాడీ షేమింగ్ కాదన్నారు. ఒక క్రీడాకారుడు ఫిట్‌గా ఉండాలని తాను ఎప్పుడూ కోరుకుంటానని తెలిపారు. రోహిత్ కొంచెం బరువుగా ఉన్నాడని భావించాను, కాబట్టి నేను దాని గురించి ట్వీట్ చేసానని తెలిపారు. అలా చెప్పడంలో తప్పు ఏమిటి అని ఆమె ప్రశ్నించారు.

# మారని పాకిస్థాన్ వక్ర బుద్ధి

## కోహ్లీపై మొహ్సిన్ ఖాన్ దురుసు వ్యాఖ్యలు

## బాబర్ ఆజమ్ ముందు కోహ్లీ జీరో అంటూ వ్యాఖ్యలు

**కరాచీ:** ఛాంపియన్స్ ట్రోఫీలో ఘోరంగా ఓడినా పాకిస్థాన్ ఆటగాళ్ల బుద్ధి మాత్రం మారడం లేదు. తాజాగా టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీపై ఆ దేశ మాజీ క్రికెటర్ మొహ్సిన్ ఖాన్ నోరు పారేసుకున్నారు. బాబర్ ఆజమ్‌తో పోల్చొద్దని .. కోహ్లీ జీరో అని వాఖ్యనించాడు. బాబర్ గణాంకాలతో కోహ్లీకి పోలికా? అని ప్రశ్నించాడు. ఇలాంటి విషయాల గురించి చర్చించడం దండగ అన్నాడు. ప్రస్తుతం పాక్ క్రికెట్ గురించి చర్చించాలి. మన జట్టుకు ప్రణాళికలు, వ్యూహాలు, జవాబుదారీతనం లేవు. తిరిగి గాడిన పడాలని పేర్కొన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ ఆట తీరుపై ఆ దేశ క్రికెట్ మాజీలు మండిపడ్డారు. ముఖ్యంగా బాబర్ ఆజమ్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు, కోచ్‌లు అతని పేలవమైన ప్రదర్శనపై విలపించారు. అయితే అందుకు భిన్నంగా మొహ్సిన్ ఖాన్ ఆశ్చర్యకరమైన ప్రకటన చేస్తూ, బాబర్ ఆజంతో పోలిస్తే విరాట్ కోహ్లీ ఏమీ కాదని నొక్కి చెప్పాడు. కోహ్లీ సున్న అంటూ ఎద్దేవా చేశాడు. మరోవైపు, పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఇంతిఖాబ్ ఆలం కూడా బాబర్ ఆజమ్ ను ఓపెనర్‌గా పంపినందుకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ను తీవ్రంగా విమర్శించారు. ఆజమ్ ఓపెనర్ కాదు. నంబర్ 3 బ్యాటింగ్ లైనప్ కి అతను వెన్నెముక, మీరు ఆ స్థానంలో బాబర్ ను పంపించే ఉంటే బాగుంటుంది. అతను ఖచ్చితంగా సెంచరీ కొట్టేవాడని అన్నాడు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో టీమిండియా ఘనవిజయం సాధించింది. ఈ టోర్నీకి ముందు కాస్త ఇబ్బంది పడిన విరాట్ కోహ్లీ.. ఈ మ్యాచ్ తో మంచి ఫామ్ లోకి వచ్చాడు. ఈ మ్యాచ్ లో కోహ్లీ ఆటను విదేశీ ఆటగాళ్లు సైతం ఫిదా అయిపోయారు. అలాంటిది మొహ్సిన్ ఖాన్ విమర్శలు చేయడం సిగ్గుచేటని నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు. ఇవే తగ్గించుకుంటే మంచిందంటూ సూచిస్తున్నారు.



# మీడియాకు మెరుగైన సౌకర్యాలు

## హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు

**ప్రజానావ, హైదరాబాద్ స్పోర్ట్స్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో క్రీడా పాత్రికేయులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావును స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జాట్) ప్రతినిధులు కోరారు. ఐపీఎల్ కవరేజీ కోసం స్టేడియానికి వచ్చే జర్నలిస్టులకు బీసీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎస్‌జాట్ 2025 వార్షిక డైరీని సంఘం ప్రతినిధులు జగన్ మోహన్ రావుతో పాటు ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, సంయుక్త కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాసరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జాట్ అధ్యక్షుడు ఆర్.కృష్ణా రెడ్డి, ఎం.శ్రీనివాస్ దాస్, ఉపాధ్యక్షుడు ఎస్.ఎస్‌బి సంజయ్, సంయుక్త కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్, ఈసీ సభ్యులు జీ.సునీల్ గౌడ్, అనిల్ యాదవ్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంత ఇచ్చినా ఆ హీరోతో నో




దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ సీనియర్ బ్యూటీ, ఆ సినిమాతో సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఆ తర్వాత నయనతారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం కేజీఎఫ్ స్టార్ యష్‌తో కలిసి టాక్సిక్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం పాన్ ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్, వివరాలను చాలా గోప్యంగా ఉంచారు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి నటిస్తున్నారని సమాచారం. మలయాళ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార పాత్ర చాలా ముఖ్యమైనదని తెలుస్తోంది. జవాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నయన్.. ఈ మూవీ తర్వాత తన పారితోషికం మరింత పెంచిందని టాక్. అయితే ఓ హీరోతో మాత్రం రూ.100 కోట్లు నటించనని చెప్పేసిందట. అతడు మరెవరో కాదు.. శరవణన్. ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. 2022లో విడుదలైన ఈ సినిమా అంతగా హిట్ కాలేదు. అయిత తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని చాలా ప్రయత్నాలు చేశాడట. కానీ నయన్ అందుకు ఒప్పుకోలేదు. నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపికా పదుకొనే, అలియా భట్ అత్యధికంగా పారితోషికం తీసుకుంటున్నారు. కానీ రూ.100 కోట్లు ఇచ్చినా అతడి పక్కన నటించనని నయన్ చెప్పినట్లు వార్తలు నెట్టింట హల్చల్ అవుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు నయన్ స్పందించలేదు.



# నాలుగు పదుల వయస్సులో తగ్గని అందం

## ఖడ్గం హీరోయిన్ స్పెషల్ అట్రాక్షన్

ఖడ్గం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు అంత సులువుగా మరిచిపోలేరు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు ఈ సినిమా తప్పక ప్రసారం కావల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, ఇందులో హీరో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, రవితేజ, బ్రహ్మాజీ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక కథానాయికలుగా సోనాలి బింద్రే, సంగీత నటించారు. ఇక చిత్రంలో ఓ భామ స్పెషల్ అట్రాక్షన్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మరెవరో కాదు కిమ్ శర్మ. ముసుగు వెయ్యొద్దు మనసు మీద అంటూ వచ్చే పాటతో ఓ ఊపు ఊపేసిన ఈ చిన్నది తెలుగు ఆడియన్స్ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అయితే చాలా మంది తారలు కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు సినీ పరిశ్రమ నుండి మెల్లగా తప్పుకుంటున్నారు. ఆ కోవలో కిమ్ శర్మ కూడా ఒకరు.ఖడ్గం చిత్రంలో శ్రీకాంత్ వెంటపడినఈ అమ్మాయి ఖడ్గం సినిమాలో వన్ ఆఫ్ ది బెస్ట్ రోల్ లో నటించింది. రామ్ చరణ్ నటించిన మగధీర చిత్రంలో కూడా ఈ భామ స్పెషల్ సాంగ్‌తో అదరగొట్టేసింది. అయితే ఎందుకో ఈ మధ్య తెలుగు సినిమాలలో కనిపించడం లేదు. బాలీవుడ్‌లో సెటిల్ అయిందని తెలుస్తుండగా, అక్కడ పలు సినిమాలతో పాటు స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. కిమ్ శర్మ.. బీటౌన్ నటుడు హర్షవర్దన్ రానాతో ప్రేమాయణం సాగించినట్టు అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఇద్దరు పలు మార్లు బయట జంటగా కనిపించారు. అయితే ఏం జరిగిందో ఏమో కాని ఈ ఇద్దరు విడిపోయారు. అయితే సినిమాలకి కాస్త దూరంగా ఉంటున్న కిమ్ శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర ఫొటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. ప్రస్తుతం కిమ్ శర్మ వయసు 44 ఏళ్లు వయస్సు ఉంటుందని, ఈ వయసులోనూ ఏమాత్రం చెరగని అందంతో అభిమానులను కట్టిపడేస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైన ఈ వయస్సులోను కిమ్ శర్మ ఇలా రెచ్చగొడుతుండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.





# హీరోయిన్‌గా చైల్డ్ ఆర్టిస్ట్

సినీరంగంలోకి బాలనటీనటులుగా అడుగుపెట్టి ఆడియన్స్ హృదయాల్లో స్థానం సంపాదించుకున్న తారల గురించి చెప్పక్కర్లేదు. చిన్న వయసులోనే అద్భుతమైన నటనతో ప్రశంసలు అందుకున్నారు. అతి తక్కువ సమయంలోనే ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించారు. కానీ ఆ తర్వాత చదువుల కోసం సినిమాలకు దూరమై.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇస్తున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె చైల్డ్ ఆర్టిస్ట్. తెలుగు కంటే ఎక్కువగా తమిళ్ సినిమాల్లోనే నటించింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ సినిమాతో ఆమెకు మరింత గుర్తింపు వచ్చింది. ఆమె మరెవరో కాదు.. యువీనా పార్థవి. తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే కోలీవుడ్ స్టార్ హీరోస్ అందరి సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసింది. అమాయకపు మాటలు, అల్లరి చేష్టలతో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. చదువుల కోసం చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న యువీనా.. ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది. ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు కథానాయికగా వెండితెరపై సందడి చేస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది యువీనా. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోస్, ట్రెడిషనల్ పిక్స్ షేర్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు క్రేజీ ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ఒకప్పుడు ఎంతో ముద్దుగా కనిపించిన ఈ అమ్మాయి.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో నెట్టింట అరాచకం సృష్టిస్తోందంటూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో ఇవాన్ ఏ కమల్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది యువీనా





# ప్రభాస్ సరసన భాగ్యశ్రీ బోర్సే

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వం-ˇసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.


Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**